# మనసు - మనిషి - మనసు

## ప్రతాప రవిశంకర్

ఇన్‌లాండ్ కవరు. ఎడ్రసు చూశాను. నాపేరే వున్నది. డోర్ నంబర్ కూడా చూసిన తర్వాత కవర్ని ఓపెన్ చేశాను. ఆ దస్తూరి నాకు అంతగా పరిచయంలేదు. సుంద్రంగా వున్నాయి అక్షరాలు. అందులో-

"డియర్ నరేంద్రా.... ఎలా వున్నావ్? ఏమైంది నీకు? నేను లేజీనెస్ వల్ల లెటర్స్ రాయటం లేదనుకో. నువ్వయినా రాయవచ్చును కదా! నీకో ముఖ్యమైన వార్త....నాకు మళ్ళీ ఇంటర్వ్యూ వచ్చింది. ఎక్కడో కాదు అక్కడే....ఈ నెల పన్నెండో తారీకున....పదకొండు రాత్రికే నీ గదిలో ప్రత్యక్షం అవుతాను. సిద్ధంగా వుండు. హోటల్‌నించి భోజనం కారియర్ తెచ్చి గదిలో వుంచు....పదకొండు రాత్రి....ఇద్దరం నీ గదిలో....తెలుసుగా....


అంతవరకు చదివేసరికే నా వళ్లంతా చెమటతో తడిసిపోయినట్లనిపించింది. ఆ ఉత్తరం నన్ను ఉద్దేశించి రాసినది కాదు.

మళ్ళీ ఎడ్రసు చూశాను- నాపేరే నాపేరు ఉన్న మనుషులింకెంతమంది ఉండే ఉండొచ్చు, కాని డోరునెంబరు నేను వుంటున్నఇంటిదే. నేను వుంటున్న కాంపౌండ్‌లో నరేంద్ర పేరుగల మనుషులు ఎవ్వరూ లేరు.

అయితే ఈ ఉత్తరం ఎవరిది? చదవటం మొదలుపెట్టాను క్యూరియాసిటీని అణచుకోలేక

"నరేంద్రా....తలచుకుంటే ఆశ్చర్యంగా వుంది. అంతా కలగా వున్నది. అలా జరుగుతుందని నేనెప్పుడూ వూహించలేదు. నా ఫ్రెండ్ సునీత ఆ గదిలోనే వుంటున్నదని ఉత్తరమైనా రాయకుండా ఇంటర్వ్యూ కోసం అక్కడకు వచ్చాను. కాని ఓ పది రోజుల క్రితమే సునీత అక్కడినుంచి వెళ్ళిపోవటం నువ్వు ఆ గదిలో వుండటం జరిగింది. నిన్ను చూడగానే నా మనసు చలించింది. అందుకే నువ్వు అడగ్గానే ఆ రాత్రి నీ గదిలో వుండిపోయాను పూర్తిగా అపరిచితుడివైన నీతో ఆ రాత్రి గడిపాను. ఆ అనుభవాన్ని జీవితంలో మరువలేను. నాకు మళ్ళీ అటువంటి అనుభవం కావాలి. పదకొండు రాత్రికోసం ఎదురుచూస్తూ వుంటాను మరి..బై.... నీ ప్రియమైన అఖిలేశ్వరి.

మరోసారి కూడా చదివాను ఆ



ఉత్తరాన్ని. నా గుండెలో ఓ విధమైన అలజడి మొదలయ్యింది....

ఈ ఉత్తరంలో వున్నదంతా నిజంగా జరిగినదేనా ? లేక నన్ను ఫూల్ని చెయ టానికి ఎవరయినా ఇలా రాశారా ?

పోసల్ముద్ర చూశాను. విజయ వాడలో పోస్టుచెయ్య బడింది ఆ ఉత్తరం తొమ్మిదవ తారీకున.

ఈ రోజు పది.

పదకొండు రేపే.... రేపు రాత్రికే ఆ ఉత్తరం నిజమయితే అఖిలేశ్వరి నా గదికి వస్తుంది.... నా వూహ నిజ మయితే ప్రస్తుతం నేను వుంటున్న గదిలో నా పేరుగల మనిషి కొన్ని రోజుల క్రితం వరకు వుండివుండాలి. ఆ గదిలోకి నేను అద్దెకు వచ్చి నెల రోజులే అయ్యింది....

అప్పటి కప్పుడే పక్క యింట్లో వుంటున్న ఓ కుర్రాడిని పిల్చి ఇంత క్రితం నాగదిలో వున్న మనిషి గురించి అడిగాను. అతని గురించి తనకేమీ తెలియదని చెప్పాడు ఇంటి యజమాని అక్కడ వుండడు. సోమాజిగూడలో వుంటాడు.

ఆమరురోజు ఉదయం పోస్టుమేన్ని అడిగి తెలుసుకుందామను కున్నాను. కానీ ఆదివారం-పోస్టమేన్ రాడు....

ఆ రోజు సాయంత్రం నేను ఆఫీసు నించి గదికి వచ్చేసరికి ఆ ఉత్తరం తలుపు సందులోనించి లోపలకు విసిరెయ్య బడివున్నది.

దీపాలు వెలిగాయి.

స్విచ్ నొక్కాను. లైటువెలిగింది వెలుతురు గదినంతటినీ పరచుకున్నది.

ఆ వెలుగులో గదిని పరిశీలించాను.

ఆ ఉత్తరమే నిజమయినట్లయితే - ఆ రాత్రి అఖిలేశ్వరి-నరేంద్ర ఎక్కడ పడుకుని వుంటారు ?


చూస్తున్నాను....

సిగరెట్టు కాలుస్తుంటే ఆఉత్తరంలో వాక్యాలు కళ్లముందు కదిలాయి- ఓ అపరిచిత వ్యక్తితో ఓ రాత్రి గడిపిన అఖిలేశ్వరి రేపు ఆ నరేంద్రను నేను కాదని తెలిసినప్పుడు నాతో గడప కుండా వెళ్లిపోతుందా? ఉండిపోతుందా? ఏమో ?

అఖిలేశ్వరి అందాన్ని అంచనా వేసు కుంటున్నాను. ఓమాదిరి అందంగా వున్నా పర్వాలేదు.

ఆ రాత్రి అఖిలేశ్వరి గురించిన ఆలోచనలతో సరిగా నిద్రపోలేదు. తెల్ల వారిన తర్వాత అద్దంలో చూసుకుంటే మొహం పీక్కుపోయివున్నది.

చాలా అసహనంగా రాత్రి వరకూ గడిపాను. హోటల్ నించి భోజనం కేరియర్ తీసుకు వచ్చాను.




ఆ రాత్రి అఖిలేశ్వరితో నేను పొందబోయే సుఖం గురించి ఆలోచిస్తున్నాను. ఆమె తప్పకుండా నా గదిలో ఆ రాత్రి గడుపుతుందనే నమ్మకం నాలో బలపడిపోయింది.

అఖిలేశ్వరికి మళ్లీ ఆ అనుభవం కావాలిట.

పదిగంటలు కావస్తుండగా నా గది బయట ఆటో రిక్షా ఆగింది. అందులోనించి దిగి మెరుపు తీగెలాంటి ఓ ఇరవైయేళ్ల అమ్మాయి ఓ సూట్కేసుతో లోపలకు వచ్చింది.

ఆమె అందం నన్ను ఎంతగానో ఆకర్షించింది....

నన్ను చూసి "నరేంద్ర గారు లేరా"? అనడిగింది ఆశ్చర్యంతో....

"నా పేరు నరేంద్ర" అన్నాను చిరునవ్వుతో.

ఆమె మరోసారి ఆశ్చర్యపోయి "మీరు నాకు తెలీదు. ఈ గదిలోకి మీరు వచ్చి ఎన్నాళ్లయింది?" అని అడిగింది.

"నెంరోజులు"

అఖిలేశ్వరి సన్నగా ఏదో గొణుక్కున్నది. ఆమె మొహంలో చోటు చేసుకున్న నిరుత్సాహాన్ని గమనించాను.

"అయితే నేను రాసిన ఉత్తరం."

"నేను అందుకున్నాను క్షమించండి. ఆ ఉత్తరాన్ని నేను చదివాను. కవరుమీద నాపేరు, ఎడ్రసు సరిగా వుండటంవల్ల ఆ ఉత్తరాన్ని ఓపెన్ చేశాను" చెప్పాను.

అలా చెప్పగానే ఆమె ముఖంలో

మారిన భావాలని నేను సరిగా అర్థం చేసుకోలేకపోయాను.

"నిజంబదే వున్నారు....రండి మీరు డిసప్పాయింట్ కావలసిన పనిలేదు. ఈ రాత్రి మీకు ఈ గదిలో గడపవచ్చు మీరు ఉత్తరంలో రాసినట్టుగానే భోజనం కెరియర్ తెచ్చి వచ్చాను."

అఖిలేశ్వరి నా కళ్ళలోకి సూటిగా చూసింది తన గురించి నాకు తెలిసిపోయినందుకు గిల్టీగా ఫీలవుతోందని గ్రహించాను.

"థాంక్స్ .... వెళ్ళొస్తాను" అని సూట్కేసును తీసుకున్నది.

అప్పుడు నేను కంగారుగా "వెళ్ళటం ఏమిటి? నన్నుల నరేంద్రగానేఅనుకోండి ఎంతో ఆశతో వచ్చి అప్పుడే వెళ్ళిపోతారా? మీరు వెళ్ళటానికి వీల్లేదు ఈ రాత్రికి నా ఆతిధ్యాన్ని స్వీకరించాల్సిందే" అన్నాను చొరవగా ఆమె చేతిలోని సూట్కేసును అందుకోబోతూ.

ఆమె ఒక అడుగు వెనక్కు వేసి అదోలా నవ్వి "మీ ఆలోచనలను చదవగలను. నా ఉత్తరం చదివి ఆశపడుతున్నట్టున్నారు. ఒక అపరిచిత వ్యక్తితో రాత్రి గడిపిన అమ్మాయి నాతో కూడా ఈ రాత్రి గడపదా అనుకుంటున్నారేమో? ఆ నరేంద్ర నా మనసును దోచుకున్నాడు. నాకు ఆ నరేంద్రతోనే అలాంటి అనుభవం కావాలి. కేవలం అనుభవమే కావాలనుకుంటే ఇక్కడి వరకు రావలసిన అవసరం లేదు. మీలాంటి మగాళ్ళు విజయవాడలో వేలమీద వున్నారు. నా గురించి శ్రమ తీసుకుని కారియర్ తీసుకు వచ్చినందుకు థాంక్స్ వెళతాను" అని సూట్కేసుతో గబగబా బయటకు వెళ్ళిపోయింది అఖిలేశ్వరి.

ఆమె వెళ్ళిపోయిన తర్వాత నాకు కడుపులో ఆకలి గుర్తుకు వచ్చింది.

నీతి తప్పటంలో కూడా ఓ క్రమం వున్నదా?

ఆలోచిస్తూ గదిలో టేబిల్ మీద మీద వున్న భోజనం కేరియర్ దగ్గరకు నడిచాను.

---

○ "ఏరా శీనూ లక్ష్మణ్‌గాడి బర్త్ డే పార్టీకి వెళ్ళావా?
"లేదురా."
"అరె! ఎందుకని?"
"ఇన్విటేషన్ లో ఆరునుంచి ఎనిమిది అనే వుంది. మరి నా వయసు తొమ్మిదికదా."

---